# 54- చెడు పదాలు ఉచ్చరించుట నివారించబడింది

## ముస్లింను ఓ కాఫిర్ అని అనుట నివారించబడింది.

عن ابن عمر ﵄ قال: قال رسول الله ﷺ: **إذا قال الرجل لأخيه: يا كافر، فقد باء**

بها أحدهما، فإن كان كما قال وإلا رجعت عليه

**"ఒక ముస్లిం తన తోటి ముస్లిం సోదరుడ్ని కాఫిర్ అని పిలిస్తే, వారిద్దరిలో ఒకరు తప్పకుండా అవిశ్వాసి అయిపోతాడు. అంటే కాఫిర్ అని చెప్పబడినవాడు అలా ఉంటే సరి, లేనిచో చెప్పినవాడే కాఫిర్ అయ్యే (ప్రమాదముంటుందని)"** ప్రవక్త ﷺ చెప్పినట్లు, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి, ముస్లిం).

عن أبي ذر رضي الله عنه أنه سمع رسول الله ﷺ يقول: **من دعا رجلا بالكفر أو قال: عدو الله، وليس كذلك إلا حار عليه**

**"ఎవరయినా ఒక వ్యక్తిని కాఫిర్ అనీ లేక దైవశతృడా అని పిలిచినచో, అప్పుడతడు (పిలువబడినవాడు) అలాంటివాడు కానిచో, ఆ మాట చెప్పినవాని వంకే తిరుగుతుంది"** అని ప్రవక్త ﷺ తో విన్నట్లు అబూ జర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి, ముస్లిం).

عن أبي المليح عن رجل قال: كنت رديف النبي ﷺ فعثرت دابته فقلت: تعس الشيطان، فقال: **لا تقل تعس الشيطان، فإنه يعظم حتى يصير مثل البيت، ويقول: بقوتي صرعته، ولكن قل: بسم الله، فإنك إذا قلت ذلك تصاغر حتى يصير مثل الذباب**

ప్రవక్త ﷺ యొక్క ఒక అనుచరుడు ఇలా చెప్పాడని, అబూ ములైహ్ ఉల్లేఖించారుః నేను ప్రవక్త ﷺ వెనక సవారిపై కూర్చున్నాను. ఆ సవారి పోటురాయి తగిలి పడబోయింది. నేను 'తఇసష్షైతాన్' (షైతాన్ నాశనమవుగాకా) అని అన్నాను. అప్పుడు ప్రవక్త ﷺ చెప్పారుః **"'తఇసష్షైతాన్' అనకు. అలా అన్నప్పుడు వాడు ఉప్పొంగి ఒక ఇల్లంత అయిపోతాడు. 'నా శక్తితో నేను పడేశాను' అని అంటాడు. అయితే 'బిస్మిల్లాహ్' అను. ఇలా అన్నప్పుడు వాడు కృంగిపోయి ఈగ లాగా అయిపోతాడు"**. (అహ్మద్).

## విశేషాలుః

1– ముస్లింను కాఫిర్ అనుట నివారించబడింది.

2– ముస్లింను దైవశతృడా అనుట నివారించబడింది.

3– ఈ పదాలు ఎవరినుద్దేశించి చెప్పబడ్డాయో వారు దానికి అర్హులు కానట్లయితే, అవి చెప్పినవారి వైపుకే తిరుగుతాయి.

4– ప్రమాద సమయాల్లో 'తఇసష్షైతాన్' అనుట నివారించబడింది. దానికి బదులుగా 'బిస్మిల్లాహ్' అనాలని ఆదేశించబడింది.